# AKKINENI NAGESWARA RAO COLLEGE

**GUDIVADA – 521 301**

## College Activities Report

## Organized By: Department of Library Science

# NATIONAL LIBRARY WEEK CELEBRATIONS




Date: 14-11-2020 to 20-11-2020

Venue: Central Library

Participating Students:




Celebrate Library Week with us! Discover the joy of reading, explore new genres, and engage with your community through exciting events and activities. Whether you're a lifelong book lover or new to the library scene, this week highlights the vital role libraries play in education and connection. Join us to honor the resources, programs, and dedicated staff that make libraries a cornerstone of lifelong learning and community enrichment.

# AKKINENI NAGESWARA RAO COLLEGE

**GUDIVADA – 521 301**

## College Activities Report

## Organized By: Department of Library Science

# PRESS CLIPPINGS

### పుస్తకం మంచి నేస్తం

గుడివాడ(రాజేంద్రనగర్) : పుస్తకం మంచి నేస్తం అని ఏఎన్నార్ కళాశాల పీజీ డైరెక్టర్ డాక్టర్ పీజేఎస్ కుమార్ పేర్కొన్నారు. గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. కళ్యాణి, నవాజ్, తేజ, సౌమ్య, అస్మ, లక్ష్మీ తులసి విజేతలుగా నిలిచారు. అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శివనాథ్, పీజీ గ్రంధాలయ అధికారిణి బీఎస్ఎస్ పద్మజ, డీఎడ్ గ్రంధాలయ అధికారిణి బి.సుభాషిణి పాల్గొన్నారు.

### భావ ప్రకటన స్వేచ్ఛ పోటీలు

గుడివాడరూరల్: ఏఎన్ఆర్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పీజీ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు భావ ప్రకటనా స్వేచ్ఛ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు తమకు నచ్చిన అంశాల గురించి 5 నిమిషాలు ప్రసంగించారు. ఈ పోటీల్లో విద్యార్థులు కరోనా, ఫ్రెండ్‌షిప్, రైతులు, నదుల అనుసంధానాలు, కుటుంబ సంబంధాలు, మోనా లిసా పెయింటింగ్, సైనికుడు, స్వేచ్ఛ తదితర అంశాల గురించి ప్రసంగించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎంబీఏ అధ్యాపకులు ఎం.బి సువర్చల, వీణ వ్యవహరించారు. ఈ పోటీల్లో విజేతలుగా డిగ్రీ విద్యార్థులు కళ్యాణ్, సురేష్, ఆకాష్, పీజీ విభాగంలో సాయిరాం, రోషణ్‌లు నిలిచారు.

**ANDHRA JYOTHI**

# AKKINENI NAGESWARA RAO COLLEGE

**GUDIVADA – 521 301**

## College Activities Report

## Organized By: Department of Library Science

# భావవ్యక్తీకరణపై పట్టుతో భవిత ఉజ్వలం



గ్రంథాలయ అధికారి రమాదేవిని సత్కరిస్తున్న దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: భావవ్యక్తీకరణపై పట్టు సాధిస్తే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని న్యాయనిర్ణేతలు, అధ్యాపకులు డాక్టర్ ఎండీ సువర్చల, వీణ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏఎన్నార్ కళాశాలలో గురువారం విద్యార్థులకు భావవ్యక్తీకరణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కరోనా, స్నేహబంధం, రైతులు, నదుల అనుసంధానం, కుటుంబ సంబంధాలు, సైనికుడు, తదితర అంశాలపై మాట్లాడారు. విజేతలుగా డిగ్రీ విభాగంలో కల్యాణ్, సురేష్, ఆకాష్, పీజీ విభాగంలో సాయిరాం, రోషన్ గెలుపొందారు.

● వాసవీ వనిత విదర్భపురి క్లబ్ ఆధ్వర్యంలో షాగులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మహిళా దినోత్సవం జరిగింది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాధికారి కె.రమాదేవిని సత్కరించారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



చల్లపల్లి: బహుమతులు పొందిన విద్యార్థులతో గ్రంథాలయ అధికారి, తదితరులు

గుడివాడ, చల్లపల్లి, న్యూస్‌టుడే: ఏఎన్నార్ కళాశాల, షాగులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఏఎన్నార్ కళాశాలలో కార్యదర్శి కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాల పఠనాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. షాగులాబ్‌చంద్‌లో జరిగిన కార్యక్రమంలో సీఐ దుర్గారావు మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. చల్లపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కొవిడ్‌పై వ్యాస రచన పోటీలు జరిపి, విజేతలకు స్థానిక గ్రంథాలయంలో బహుమతులు ప్రదానం చేశారు.

**EENADU**